# గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి -దద్దాల







**కనిగిరి జనసాక్షి:** వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం పీసీపల్లి మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీలకు సంబందించి ఏర్పాటు చేసిన నాయకులు, కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా మండల నాయకులతో కలిసి దద్దాల మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దద్దాల ఈ సమావేశానికి హాజరైన వైసీపీ నాయకులకు, కార్యకర్తలు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మన నాయకుడు జగనన్న ఆదేశాల మేరకు,మన జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివన్న నేతృత్వలో,మన పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రీజనల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరావు సలహాలతో, మన నియోజకవర్గ నాయకులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి, అన్ని మండలాల పార్టీ నాయకులు, పెద్దల సూచనలు,సలహాలతో అందరి అడుగుజాడల్లో కనిగిరి నియోజకవర్గం ఇన్‌చార్జిగా అందరిని కలుపుకొని జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకొనే వరకూ అలుపెరుగకుండా మీ అందరి సహకారంతో కృషి చేస్తానని సభా ముఖంగా తెలియజేస్తున్నాని అన్నారు. పీసీపల్లి మండలంకు సంబందించి రాష్ట్ర, జిల్లా మండల, గ్రామ స్థాయి వరకూ దాదాపు 400 మందికి పార్టీ పరంగా పదవులు నియమించడం జరిగితుందని, పార్టీ మండల అధ్యక్షులుగా గోపవరపు బొర్రారెడ్డి, మండల ఉపాధ్యక్షులుగా పోలు జయరామి రెడ్డి,యేరవ నరసింహ చౌదరిని నియమించినట్లుగా ప్రకటించారు. మిగిలిన కమిటీ సభ్యులను రెండు రోజుల్లో పూర్తి చేయునట్లు తెలిపారు. గత మన ప్రభుత్వం హయాంలో జగనన్న నాయకత్వంలో సంక్షేమం పథకాలు, మెడికల్ కాలేజీలు,పోర్టులు,ఫిషింగ్ హార్బర్లు, కృష్ణలంక రీటైనింగ్ వాల్ లాంటి వాటితో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిసింది అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చెయ్యలేక కూటమి ప్రభుత్వం డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుంతోందన్నారు. ప్రశ్నించిన కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యుల మీద అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నారని కూటమి ప్రభుత్వం పై దద్దాల నారాయణ యాదవ్ ధ్వజమెత్తారు. అనంతరం మండల అధ్యక్షులుగా నియమి తులైన గోపవరపు బోర్రా రెడ్డిని దద్దాల పూలమాల, దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.


గోపవరపు బొర్రారెడ్డి మాట్లాడుతూ మళ్ళీ మండల అధ్యక్షులుగా నియమించినందుకు జగన్ మోహన్ రెడ్డికి, బూచే పల్లి శివప్రసాద్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కారుమూరి నాగేశ్వరావు, దద్దాల నారాయణ యాదవ్ కి మండల నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మండలంలో అందరిని కలుపుకొని పోతూ సమానంగా కమిటీలలో నియమిస్తామని మండలంలో పార్టీ ఎదుగుదలకు పనిచేస్తాని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమలో జడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంత ఓకేరెడ్డి,మేకల మాల్యాద్రి, భూమిరెడ్డి కొండారెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కటికల వెంకటరత్నం, సైకం ఏడుకొండలు రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి,పల్నాటి భాస్కర్‌రెడ్డి, గోడినారాయణరెడ్డి, పాపబత్తిన నాగేశ్వరావు, మైలా రమణమ్మ,గుంటగాని భాస్కర్,పరిమి వెంకట్రావు, తాళ్ళూరి మరియమ్మ,మోతుకూరి నరేంద్ర, నల్లగంగుల శ్రీను,మూలె రాజశేఖరరెడ్డి, శీలం సుదర్శన్,కోంద్రు నరసింహం,ఉండెల వెంగళరెడ్డి, పరుచూరి రమేష్, శ్రీకాంత్,నాగేశ్వరరావు, దత్తాత్రేయ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,నరాల కొండారెడ్డి, వేమూరి సుబ్బారావు ,దివ్య,చీమల బ్రహ్మ రెడ్డి,రోశిరెడ్డి, నాగార్జున రెడ్డి,అనిల్,లక్ష్మీ రెడ్డి,మందా మోహన్ రెడ్డి, పూండ్ల రాజు,లెక్కల ఎరుకులరెడ్డి,యర్రంరెడ్డి మోహన్ రెడ్డి,చుండి కోటయ్య,కోటిరెడ్డి,ఉండెల వెంకటకృష్ణ రెడ్డి,లింగాలదిన్నే నరసింహరెడ్డి,మైల కొండయ్య, మహా లక్ష్మయ్య, అత్యాల ఇస్సాకు, విల్సన్, సూరా మాళ్యాద్రి,అంద్రా వెంకట్రావు, రాజేష్,రమేష్,గుడిపూడి చినమాలకొండయ్య, అత్యాల సుందరం, అత్యాల మోష,ఇరిగినేని హజరత్,చెన్నుపాటి వెంకట్రావు,సాయి,కాకుమాను వెంకటేశ్వర్లు, భోగాల బాలనరసింహరెడ్డి, బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు, గుంటగాని పిచ్చయ్య, చిరిపిరెడ్డి సరస్వతి,పిచ్చిరెడ్డి,ఇండ్ల శ్రీకాంత్, ఈర్ల శ్రీను, కంటూ కేశవ,మరియు మొదలైన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్‌గా దేవరాజు ఎన్నిక



**గుడ్లూరు జనసాక్షి:** మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్‌గా జి. దేవరాజు ఎన్నికయ్యారు. మండల కేంద్రమైన గుడ్లూరులోని కృపారావు చర్చిలో పాస్టర్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. ప్రెసిడెంట్‌గా జి. దేవరాజు, వైస్ ప్రెసిడెంట్‌గా జి. ఇమ్మానియేలు, సెక్రటరీగా.ఆర్. రూబెన్, జాయింట్ సెక్రటరీగా జి. కృపారావు, ట్రెజరర్‌గా టి. ప్రభాకర్, సలహాదారుడుగా దేవకుమార్‌లను పాస్టర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టి.హేమలత, జి. నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభం



**కందుకూరు జనసాక్షి:** వలేటివారిపాలెం మండలంలో 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. వలేటివారిపాలెం, పోకూరు హైస్కూళ్లను విద్యార్థులకు పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. మొత్తం 379 మంది విద్యార్థులు ఈ కేంద్రాలలో పరీక్షలు రాయనున్నారు. ఇందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేసింది. ఈ నెల 31వరకు ఉదయం 9.30 గంటల నుంచి మద్యాహ్నం 12.45వరకు జరగనున్నాయి. పోకూరులో సెంటరులో శాఖవరం, పోకూరు, వీఆర్ కోట, నలదలపూరు, పోకూరు ఆక్స్‌ఫర్డ్ స్కూళ్లకి చెందిన 183మంది పరీక్షలు రాయాల్సి ఉండగా సోమవారం ఒకరు హాజరుకాలేదు. పోకూరు సెంటర్‌కి మొగిలిచర్ల హైస్కూలు మ్యాథ్స్ అసిస్టెంటు రవిశంకర్ ఛీఫ్ సూపరింటెండుగా, పెదపవని స్కూలు అసిస్టెంటు సయ్యద్ షాహుల్ డిపార్టమెంటల్ అధికారులుగా, కందుకూరు ఎంఈవో-2 సుబ్బారెడ్డి కస్టోడియన్‌గా, వివిపాలెం ఎంఈవో మల్లికార్జున్ సిటింగ్ స్క్వాడ్‌గా వ్యవహరించారు. విద్యార్థులకు వైద్యశాఖ సూపర్‌వైజర్ కె.పద్మావతి వైద్యసేవలు అందించారు. వలేటివారిపాలెం ఎస్సై మరిడి నాయుడు పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు. అదేవిధంగా వలేటివారిపాలెం సెంటరులో వలేటివారిపాలెం, చుండి మోడల్‌స్కూలు, కెజీబీవి స్కూలుకి చెందిన 196 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పెదపవని పాఠశాలకు చెందిన టి. శ్రీనివాసులు ఛీఫ్ సూపరింటెండెంటుగానూ, గుడ్లూరు స్కూలు అసిసెంటు బీవీఎల్ మూర్తి డిపార్టమెంటల్ అధికారిగా వ్యవహరించారు.

## మండల కేంద్రమైన గుడ్లూరు మెయిన్ బజారు రోడ్డును వెడల్పు చేయాలి -సీపీఎం



**గుడ్లూరు జనసాక్షి:** గుడ్లూరులో మెయిన్ బజార్లో జరిగిన ఆక్రమాలను తొలగించి,రోడ్డు వెడల్పు చేసి నిర్మాణం చేపట్టాలని సీపీఎం పార్టీ, సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వై వెంకటేశ్వర రావుకి వినతి పత్రం అందజేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, మార్చి8 నుండి 17 వరకు సీపీఎం ప్రజా చైతన్య యాత్రలు జరిగాయి. సర్వేలో గుర్తించిన సమస్యలపై సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో, ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు,గుడ్లూరు 1సచివాలయం కార్యదర్శి ఎన్ నరేష్‌కి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా సీపీఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైందని, పారిశుధ్య మెరుగుదల కోసం, పంచాయితీ కార్మికుల సంఖ్యను పెంచాలని, అన్ని ప్రాంతాల్లో ఉన్న చెత్తను ప్రతిరోజు తొలగించాలని కోరారు. గుడ్లూరు గ్రామ ప్రజలకు ప్రతిరోజు మంచినీరు తాగే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ పేటలలో ప్రభుత్వ మినరల్ వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసి ఉచితంగా మంచినీరు ఇవ్వాలన్నారు, నిరుపయోగంగా ఉన్న సచివాలయం వన్ బిల్డింగును, రైతు భరోసా కేంద్రాన్ని, శుభ్రం చేసి పందులు చేరకుండా చర్యలు తీసుకొని దాని వినియోగంలోకి తీసుకు రావాలని పేర్కొన్నారు. గుడ్లూరు గ్రామంలో సైడ్ కాలం లేని కారణంగా ఒకపక్క పందుల దుర్గంధం, మరొకపక్క దోమల విలయతాండం వల్ల జ్వరాలు, చికెన్ గున్యా వల్ల కాళ్లు చేతులు నొప్పులు, వచ్చి ఆసుపత్రులకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీని నివారణకు బ్లీచింగ్, దోమల మందులు ఫ్యాగింగ్ చేయాలని తెలిపారు. గంధర్వ గిరిజన కాలనీలో, కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు వెలిగించాలని, గుడ్లూరులో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, గుడ్లూరు శాఖ కార్యదర్శి, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, నాయకులు దామాకృష్ణయ్య,సుంకరవిజయ,కొప్పోలు నారాయణ, కొమరగిరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు -సుధాకర్



**కందుకూరు జనసాక్షి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కోశాధికారి కొత్తూరి వెంకట సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఉండవల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఒక యుగ పురుషుడిని కొనియాడారు. పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరాహార దీక్ష చేసినందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధానిలో 58 అడుగుల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం నెలకొల్పుతానని, పొట్టి శ్రీరాములు సొంత గ్రామమైన అప్పటి నెల్లూరు జిల్లా ఉన్నటువంటి గ్రామంలో ఆయన సొంత ఇంటిని మ్యూజియంగా తయారు చేస్తానని తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కూటమి పెద్దలకు, ఎప్పుడూ అనునిత్యం వైశ్యులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని ముందుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్‌కి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి కందుకూరు పట్టణ ప్రజల తరఫున కొత్తూరి వెంకట సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు- వెంకటేశ్వర్లు



**కందుకూరు జనసాక్షి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కందుకూరు నియోజకవర్గ వాణిజ్యవిభాగం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఉండవల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఒక యుగ పురుషుడిని కొనియాడారు. పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరాహార దీక్ష చేసినందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధానిలో 58 అడుగుల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం నెలకొల్పుతానని, పొట్టి శ్రీరాములు సొంత గ్రామమైన అప్పటి నెల్లూరు జిల్లా ఉన్నటువంటి గ్రామంలో ఆయన సొంత ఇంటిని మ్యూజియంగా తయారు చేస్తానని తెలిపారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎప్పుడూ అనునిత్యం వైశ్యులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని ముందుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్‌కి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి కందుకూరు తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం తరపున కందుకూరు నియోజవర్గ ఆర్యవైశ్యుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.